135

**తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమీషన్ వారికి,**

5వ అంతస్తు, సింగరేణి భవన్, లక్డీకపూల్, రెడ్‌హిల్స్

హైదరాబాద్ - 500044.

ఓపి నెం. 76 & 77 ఆఫ్ 2015

తేది. 07.03.2015

హైదరాబాద్

ఈ క్రింది అంశాలలో పిటీషన్ దారు కమీషన్ వారిని కోరే విన్నపములు

1) పంపిణీ సంస్థలు విద్యుత్ చార్జీలు పెంచుతూ చేసిన ప్రతిపాదనలు అంగీకరించ వద్దు.
2) విద్యుత్ కొనుగోలుకు చెల్లించే ఖరీదు సమీక్ష చేయాలి.
3) విద్యుత్ పంపిణీ - సరఫరా నష్టాలపై పంపిణీ సంస్థలు ఇచ్చిన వివరాలు పరీక్షించాలి.
4) గత అంచనాకు మించిన ఖర్చులపై వివరాలు ఇవ్వాలి.
5) విద్యుత్ షాక్ మరణాల నివారణకు చర్యలు తీసుకోవాలి.
6గృహాలకు నెలకు 30 యూనిట్లు వాడేవారికి టారిఫ్ ఉచితంగా ఇవ్వాలి.
7) కమీషన్ ముందు పిటీషన్ దారు వ్యక్తిగతంగా పాల్గొని వివరించడానికి అనుమతి ఇవ్వగలరు.
8) వ్యవసాయ విద్యుత్ వినియెగంపై సమీక్ష జరగాలి.

**ఈ అంశాల పై పిటీషన్ ఇచ్చినవారు :**

అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఎఐకెఎంఎస్), తెలంగాణ రాష్ట్ర కార్యాలయం, ప్లాట్ నెం.658, మార్క్స్‌భవన్, విద్యానగర్, హైదరాబాద్-44,

**ప్రతినిధి**

కె.రంగయ్య , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఎఐకెఎంఎస్), ప్లాట్ నెం.658, మార్క్స్‌భవన్, విద్యానగర్, హైదరాబాద్-44, ఫోన్: 9490700088,

TSERC, HYDERABAD
INWARD
7 MAR 2015
No. 484 Signature

**మరియు**

**రెస్పాండెంట్స్ చిరునామా మరియు అడ్రాస్ :**

ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

ఉత్తర విద్యుత్ పంపిణీ కంపెనీ, తెలంగాణ

దక్షిణ విద్యుత్ పంపిణీ కంపెనీ,తెలంగాణ

K. Rangaiah, (State General Secretary) (AIKMS),
Plat No - 658, Marx Bavan, Vidyanagar, Hyd.-44.
Phone - 9490700088.

**తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమీషన్ వారికి,**

5వ అంతస్తు, సింగరేణీ భవన్, లక్కడీకాపూల్, రెడ్‌హిల్స్

హైదరాబాద్ – 500044.

1.1. క్రింద తెలిపిన సలహాలు, అభ్యంతరాలు 11-2-2015న న్యూస్ పేపర్లలో వచ్చిన బహిరంగ ప్రకటన ఆధారంగా తయారు చేయడం జరిగింది.

2.1. విద్యుత్ చార్జీలు అమలులోకి వచ్చే కంటే 120 రోజుల ముందుగా కొత్త టారిఫ్ ప్రకటన ప్రక్రియ ప్రారంభం కావాలి. కానీ48 రోజుల ముందు మాత్రమే కొత్త టారీఫ్‌లపై ప్రతిపాదన ప్రకటించారు. వ్యవధి తక్కువ వున్నందున అభ్యంతరాలు తెలపడానికి ప్రజా విచారణ సందర్భంలో కూడా అవకాశం ఇవ్వగలరు. నోటిఫికేషన్ తరువాత కనీసం 30 రోజులుండాలి. ఏ.ఆర్.ఆర్, టారీఫ్ వివరాలు ఒకేసారి ప్రకటించలేదు. వివరంగా, విస్తృతంగా వినియోగదారులు ప్రజా విచారణలో పాల్గొనే అవకాశం ఇవ్వగలరని మనవి.

**విద్యుత్ అవసరాలు – అంచనాలు**

3.1 రాష్ట్ర విభజనకారణంగా విద్యుత్ ఉత్పత్తి వాటాల విషయంలో స్పష్టత లేదు. ఎవరికి ఎంతా వాటా తేలకుండా లభ్యతపై అంచనాకు ఎలా వస్తారు. దీనిని కమీషన్ నిర్ధారించాలి.

3.2 వచ్చే సంవత్సరానికి అవసరం అయిన విద్యుత్ అంచనా వాస్తవాలపై ఆధారపడి లెక్కించాలి. విద్యుత్ పొదుపు, సోలార్ విద్యుత్ వినియోగం అంశాలు పరిగణలోకి తీసుకుంటే నేడు వేసిన అంచనాలు ఎక్కువగా వున్నాయి.

3.3 వ్యవసాయ వినియోగంలో అనేక ప్రమాణాలు తీసుకోవడం ద్వారా విద్యుత్ పొదుపుకి అవకాశం వుంది అనేది వాస్తవం. డిటిఆర్, కేపాసిటర్లు వినియోగం ద్వారా విద్యుత్ పొదుపు పెరుగుతుంది.అలాగే వాస్తవ వినియోగ లెక్కలు నిర్ధిష్టంగా ఉండాలి. ఆ విధంగా లేవు.

3.4 పంపిణీ – సరఫరా నష్టాలు తగ్గాలి. కానీ విచిత్రం ఏమిటీ అంటే పెరుగుతున్నట్లు లెక్కలు చూపారు.

ఉత్తర డివిజన్‌లో 2013-14లో13.31 నుండి 15.56% కి పెంచారు.

దక్షిణ డివిజన్‌లో 2013-14లో 13.20% నుండి 14.91% కి పెంచారు.

సామర్థ్యం పెరుగతున్నదా? తగ్గుతున్నదా? వాస్తవాలు పరిశీలించాలి. ఎక్కువ వృధా నుండి తక్కువ వృధాకి దారితీయాలి గానీ ఎక్కువ వృధా జరగటానికి అనుమతి అడగటం విచిత్రంగా వుంది. వృదాని అరిట్టాలి. దీని మూలంగా ఖర్చు తగ్గుతుంది.

**విద్యుత్ కొనుగోలు ఖరీదు**

4.1 వార్షిక ఆదాయ అవసరాలలో విద్యుత్ కొనుగోలుకే 77% ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఇది పరిశీలించాలి.

4.2 విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు అన్నీ ఉమ్మడి రాష్ట్రంలో చేసుకున్నవి అనే కారణంతో ఆం.ప్ర ప్రభుత్వం రద్దుకు ప్రతిపాదించింది. రెండు రాష్ట్రాల మధ్య విద్యుత్ కేటాయింపులు, వాటి ధరలలో మార్పులు బహిరంగ విచారణ ద్వారానే జరగాలి.

4.3 వార్షిక అవసరం రెండు డిస్కంలకు రూ. 26,473.77 కోట్లు పేర్కొని లోటు పూడ్చుడానికి రూ. 1088.61కోట్ల కొత్త చార్జీలు వేస్తూ, ప్రభుత్వం నుండి రూ. 6476.30 కోట్లు అవసరం వుంటుందని పేర్కొన్నారు. దీనిలో పై ప్రమాణాలు పాటిస్తే అదనపు చార్జీలు వేయవలిసిన అవసరం లేదు.

**కొత్త విద్యుత్ స్థిర చార్జీలలో వ్యత్యాసాలు**

4.4 కెటిపిపి-కెటిపిఎస్- **VI** కి యూనిటికి రూ. 1-79 పై. కెటిపిపి-**II** కి యూనిట్‌కి రూ. 2-75 పై యుఎంపిపి-ముంద్ర 4000 ఎండబ్ల్యూలో యూనిట్ ధర 0.98 పై॥ వుంది. వీటి నుండి విద్యుత్ కొనుగోలు ధర, కమీషన్ నిర్ణయంపై ఆధారపడి వుంది. వీటిలో కొత్త పవర్ ప్లాంట్‌లో స్థిర ధరలు ముంద్రా కంటే 100% ఎక్కువ వున్నాయి. ఎందుకు నిర్మాణ ఖర్చులలో తేడాలు చూపారు. కాపిటల్ వ్యయం పెరగడానికి కారణం నిర్మాణ జాప్యం. పాలకుల నిర్లక్ష్యం కారణంగా పెరిగిన ఖర్చు భారం ప్రజలపై వేస్తున్నారు.

అస్థిర ఖరీదు

5.1 వివిధ విద్యుత్ ప్లాంటులకు వాడేది ఒకే ఇంధనం అయినా యూనిట్ ఖరీదులలో తేడాలున్నాయి. హిందూజాకి యూనిట్‌కి 1.86 పై॥ వుంటే ఎన్‌టిపిసి–సింహాద్రికి 2.60 పై॥ కొనే ఒప్పందం వుంది. ఈ రెండూ వాడేది మహానది బొగ్గే. కానీ 40% తేడా వుంది.కెటిపిఎస్**VI** కి అస్థిర ఖరీదు క్రింద యూనిట్‌కి 2.73పై ఇవ్వడం కారణం చెప్తూ, మహానది బొగ్గు కారణం చెప్పారు. ప్రక్కనేవున్న సింగరేణి బొగ్గు కేటాయిస్తే తగ్గుతుంది.

5.2 గ్యాస్ ధరలు పెరిగాయని గ్యాస్ ప్లాంట్ల ద్వారా కొనే విద్యుత్‌కి అస్థిర చార్జీలు పెంచారు. ఇవి కూడా రూ. 2.62 నుండి రూ. 3.44/- గా నిర్ణయించారు. జివికెకి యూనిట్‌కి 2.62/- గా నిర్ణయిస్తే రిలెయన్స్ విద్యుత్ యూనిట్‌కి 3.44గా నిర్ణయించారు. గ్యాస్ మనదే. అయినా గ్యాస్ కేటాయింపు దీని ధర కేంద్రం నిర్ణయించడం ద్వారా దీని భారం రాష్ట్ర ప్రజలు బరాయించ వలసివస్తుంది. గ్యాస్ పవర్ ప్లాంట్‌లు నిర్మాణం అయివున్న కాలంలో ఒప్పందం ప్రకారం గ్యాస్ ఇవ్వని కారణంగా విద్యుత్ ఉత్పత్తి కొరత ఏర్పడింది. అధిక ధరకు విద్యుత్ కొనే స్థితికి దారితీసి అదనపు భారం ప్రజలపై వేస్తున్నారు. రాష్ట్ర అవసరాలు తీరిన తరువాతనే గ్యాస్ బయట రాష్ట్రాలకు ఇవ్వాలి. నిర్మాణం అయిన గ్యాస్ ప్లాంట్‌లకు కేంద్రం గ్యాస్ ఇచ్చే విధంగా డిస్కాంలు రంగంలో దిగాలి. కేంద్రంపై వత్తిడి తీసుకురావాలి.

సరఫరా – పంపిణీ నష్టాలు

6. రాష్ట్ర విభజన కారణంగాసెంట్రల్ డిస్కం పరిధిలో వున్న కర్నూలు, అనంతపురం జిల్లాలు ఆం.ప్ర లో దక్షిణ డివిజన్ విద్యుత్ పంపిణీ సంస్థకి మార్చారు. ఖమ్మంలోని 7 మండలాలు ఈపిడిసిఎల్‌కి మార్చారు. ఈ మార్పుల కారణంగా గత మల్టీఇయర్ టారిఫ్ ప్రమాణాలు పున:సమీక్ష చెయ్యాలి. 24 గంటలు విద్యుత్ పంపిణీ కోసం కేంద్రం, రాష్ట్రం కోట్లు ఖర్చు చేసే విధానం ముందుకు వస్తుంది. నష్టాలు తగ్గే అవకాశం వుంది. ఆదాయ అంచనాలు, రాబడులకు ఎందుకు తేడా వుంటుందో వివరించాలి. విద్యుత్ తయారీకి వాడే బొగ్గు అధిక రేటులో కొనడం, అవసరం లేకున్నా ఖరీదైన విదేశీ బొగ్గు కొనడం వల్ల ఈ భారం ప్రజలపై వేస్తున్నారు. బొగ్గు వినియోగంలో అనేక లోపాలున్నాయి. అనేక సందర్భాలలో ఎత్తిచూపాం. ఎక్కువ ఖరీదుకు విద్యుత్ కొనడం, నేడు టి&డి నష్టాన్ని తగ్గించడానికి బదులుగా పెంచి చూపారు. తగిన సిబ్బందిని నియమించక పంపిణీలో నియంత్రణ, రెవెన్యూ వసూలలో నిర్లక్ష్యంతో భారం పెరిగి ఈ భారాన్ని ప్రజలపై వేస్తున్నారు. మన గ్యాస్, మన బొగ్గు, మన శ్రమజీవులు, మన సాంకేతిక పరిజ్ఞాణం సక్రమంగా వినియోగిస్తే చార్జీలు పెంచడం కాక తగ్గించవచ్చు. పొదుపు మూలంగా ఉత్పత్తి భారం తగ్గుతుంది. కాలుష్య నియంత్రణ చేయవచ్చు.

ట్రూ అప్

7. గత ఖర్చులకు వివరణ లేకుండా ట్రూ అప్ విధానం పాటించడం ఏపాటి సరియైనది. ఈఆర్‌సి అనుమతించ రాదు.

8. విద్యుత్ షాక్‌తో ప్రాణ, ఆస్తి నష్టం జరుగుతుంది. నివారణకు తగిన చర్యలు తీసికోవాలి. మరణించిన వారికి కనీసం 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. పశువులు, ఇతర జీవులు చనిపోతే వాటన్నింటినీ అంచనా వేసి తగిన నష్టపరిహారం ఇవ్వాలి. ముఖ్యంగా షాక్ నివారణా చర్యలపై కేంద్రీకరించాలి.

క్రింది అంశాలు మీ దృష్టికి తెస్తున్నాం

1) పంపిణీ సంస్థలు విద్యుత్ చార్జీలు పెంచుతూ చేసిన ప్రతిపాదనలు అంగీకరించ వద్దు.
2) విద్యుత్ కొనుగోలుకు చెల్లించే ఖరీదు సమీక్ష చేయాలి.
3) విద్యుత్ పంపిణీ – సరఫరా నష్టాలపై పంపిణీ సంస్థలు ఇచ్చిన వివరాలు పరీక్షించాలి.
4) గత అంచనాకు మించిన ఖర్చులపై వివరాలు ఇవ్వాలి.
5) విద్యుత్ షాక్ మరణాల నివారణకు చర్యలు తీసుకోవాలి.
6) గృహాలకు నెలకు 30 యూనిట్లు వాడేవారికి టారిఫ్ ఉచితంగా ఇవ్వాలి.
7) కమీషన్ ముందు పిటీషన్ దారు వ్యక్తిగతంగా పాల్గొని వివరించడానికి అనుమతి ఇవ్వగలరు.
8) వ్యవసాయ విద్యుత్ వినియెగంపై సమీక్ష జరగాలి.

పిటీషనర్

తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమీషన్ వారికి,
5వ అంతస్తు, సింగరేణీ భవన్, లక్కడీకపూల్, రెడ్‌హిల్స్
హైదరాబాద్ - 500044.

ఈ క్రింది అంశాలలో పిటీషన్ దారు కమీషన్ వారిని కోరే విన్నపములు

1) పంపిణీ సంస్థలు విద్యుత్ చార్జీలు పెంచుతూ చేసిన ప్రతిపాదనలు అంగీకరించ వద్దు.
2) విద్యుత్ కొనుగోలుకు చెల్లించే ఖరీదు సమీక్ష చేయాలి.
3) విద్యుత్ పంపిణీ - సరఫరా నష్టాలపై పంపిణీ సంస్థలు ఇచ్చిన వివరాలు పరీక్షించాలి.
4) గత అంచనాకు మించిన ఖర్చులపై వివరాలు ఇవ్వాలి.
5) విద్యుత్ షాక్ మరణాల నివారణకు చర్యలు తీసుకోవాలి.
6గృహాలకు నెలకు 30 యూనిట్లు వాడేవారికి టారిఫ్ ఉచితంగా ఇవ్వాలి.
7) కమీషన్ ముందు పిటీషన్ దారు వ్యక్తిగతంగా పాల్గొని వివరించడానికి అనుమతి ఇవ్వగలరు.
8) వ్యవసాయ విద్యుత్ వినియెగంపై సమీక్ష జరగాలి.

**తెలుపుతున్న అభ్యంతరాల, విన్నపాల ధృవీకరణ**

నేను కెచ్చెల రంగయ్య, తండ్రి: కన్నంరెడ్డి, ఈ క్రింది పేర్కొన్న విషయాలన్నీ ఖచ్చిమైనవని ఇందు మూలం ధృవీకరిస్తున్నాను.

1) నేను అఖిల భారత రైతు-కూలీ సంఘం, రాష్ట్ర ప్రధానకార్యదర్శిని తెలిపిన అభ్యంతరాలకు, విన్నపాలకు బాధ్యుడను.

2) దీనితో రాసిన అభ్యంతరాలు, విన్నపాలు అన్నీ నేనే రాసాను. పంపిణీ సంస్థలు ప్రతిపాదించిన టా 2015-16కి సంబంధించిన సమాచారం పిఎంజిఇఆర్ మరియు ఏఐకెఎంఎస్ వారు సేకరించారు. ఇవి వాస్తవాల భావిస్తున్నాను.

పిటిషనర్
కెచ్చుల రంగయ్య

తేదీ.07.03.2015